నవతెలంగాణ

1

నల్లగొండ

శుక్రవారం | డిసెంబర్ 13, 2024 | www.navatelangana.com

మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సన్మానం



నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం పన్నాల గూడెంలోని క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ గా నియమితులైన గుత్త మంజుల మాధవరెడ్డి తో పాటు డైరెక్టర్లను సన్మానం చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

సోమరాజు ఆశయ సాధనకు కృషి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఎంసీపీఐయూ అవిర్భావంలో కృషి చేసిన, పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేసిన సోమరాజు ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. గురువారం సోమరాజు పదవ వర్థంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సోమరాజు కూలీల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాడారని, కూలీల రేట్లు పెంచాలని, నిరుపేదలకు భూములు పంచాలని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో పోతుగంటి కాశీ, రామాంజి జ్యోతి, కిరణ్, భరత్, రవి, మల్లేష్, యాదమ్మ, ఇమ్మానియేల్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎగుమతులకు అనువైన ఉత్పత్తుల పై దృష్టి సారించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్లగొండ జిల్లాలో ఎగుమతులకు అనువైన ఉత్పత్తుల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎగుమతుల విధానంపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎగుమతులకు అనువైన ఉత్పత్తులు, క్లస్టర్ల అభివృద్ధికి కావాల్సిన పరిస్థితులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎగుమతులకు అవసరమయ్యే ఉత్పత్తుల విషయంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రోత్సాహం ఇస్తామని, ఎస్ హెచ్ జి మహిళా సంఘాలు, ఉత్పత్తుల ఏర్పాటుపై ముందుకు వచ్చినట్లయితే వారికి అవసరమైన భూమిని తక్కువ రేటుకు ఇస్తామని ఆయన తెలిపారు. ఎఫ్ఐఈఓ కులకర్ణి మాట్లాడుతూ ఎగుమతులకు అనువైన పరిశ్రమల ఏర్పాటు గురించి, వాటి విధానం గురించి వివరించారు. ఐటిఆర్సి, టిఎస్ఐఐసి అధికారి క్లస్టర్ ఏర్పాటు చేసుకునే విధానం, క్లస్టర్ల గురించి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ ,హార్టికల్చర్ డిడి సాయిబాబా, నాబార్డ్ , డిఆర్డిఓ అధికారులు ,టిఎస్ఐఐసి అధికారులు, కట్టంగూరు ఎఫ్టిఓ అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి, రైస్ మిల్లర్ల అధ్యక్షులు, రైస్ మిల్లర్లు, పవర్లూమ్ అసోసియేషన్ అధ్యక్షులు, స్వయం సహాయక మహిళా సంఘాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులు

నవ తెలంగాణ -క్లాక్ టవర్



మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జంజరాల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుడుతాల సైదులు ఆధ్వర్యంలో టీఆర్ఎస్కేవీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటేశం, జిల్లా నాయకులు శివ గురువారం దొడ్డి కొమరయ్య భవన్‌లో సీఐటీయూలో చేరారు. వారికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కండువా కప్పి సీఐటీయూలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఏడు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ సబ్ స్టేషన్ ఆపరేటర్ లకు 9 నెలలు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని,పీఎఫ్, ఈఎస్ ఐ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు సీఐటీయూలో చేరడం అభినందనీయమని అందరూ కలిసి ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.బత్తుల వెంకటేశం మాట్లాడుతూ సిఐటియు చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై చేరుతున్నామన్నారు. గతంలో సీఐటీయూచేసిన పోరాటాల ఫలితంగానే వేతనాలు పెరిగాయని తెలిపారు. త్వరలో టీఆర్ఎస్కేవీ నుండి మరికొంత మంది సీఐటీయూలో చేరడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మాజీ కౌన్సిలర్ సిఐటియు పట్టణ నాయకులు అవుట రవీందర్, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ , యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల మురళి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు



నవతెలంగాణ-కట్టంగూర్

విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని ఆయా క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మండల అభివృద్ధి అధికారి పి. జ్ఞాన ప్రకాష్ రావు అన్నారు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, మండల కార్యాలయ పర్యవేక్షణ చలపతి ఫిజికల్ డైరెక్టర్లు విజయ్ కుమార్ ,శ్రీనివాస్, మాణిక్యం,రాజశేఖర్ రెడ్డి పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి సర్వే

- గ్రూప్ 2పరీక్షలకు సర్వం సిద్ధం
- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణ శివారులోని తాళ్లగడ్డ సర్వే నెంబర్లు 60, 61 లలో గురువారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. మొత్తం 3ఎకరాల 20 గుంటలకు గాను సర్వే లో 1 ఎకరం 30 గుంటలు మాత్రమే ప్రభుత్వ భూమిగా తేలింది. ఈ భూమికి నేడు హద్దులు నిర్ణయించి అట్టి భూమిలో ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీటి వెంకటాచారి, సర్వేయర్ ఖదీర్ తహసీల్దార్ హరిబాబు ఆర్ఐ ఠాకూర్ రామక్రిష్ణ పాల్గొన్నారు.

గ్రూప్ 2పరీక్షలకు సర్వం సిద్ధం

ఈ నెల 15,16 తేదీలలో జరుగనున్న గ్రూప్ 2పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ పరిధిలో మొత్తం 28 పరీక్ష కేంద్రాలలో 7942మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఓఎంఆర్ షీట్లు 8వేలు రాగా డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో భద్రపర్చినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ కో ఆర్డినేటర్లుగా వెంకటరమణ మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు లు వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు

డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని డంపింగ్ యార్డ్‌ని మున్సిపల్ అధికారులతో కలసి గురువారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించారు. గతంలో డంపింగ్ యార్డ్ అస్తవ్యస్తంగా ఉండి మున్సిపల్ వాహనాలు వెళ్లేందుకు కూడా వీలు లేకుండా ఉండేది వాటి ద్వారా వచ్చే దుర్వాసన, వాటిని కాల్చడం వలన వచ్చే పొగ మూలాన చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతుండే వారని తెలిపారు. 8 నెలలుగా పలు మార్లు డంపింగ్ యార్డు సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసి డంపింగ్ యార్డ్ లోని పొగను పూర్తిగా నిర్మూలించారని చెప్పారు. అలాగే మున్సిపల్ వాహనాలు వెళ్లే విధంగా చుట్టూ చత్తని శుభ్రంగా చేయించామని చెప్పారు. డంపింగ్ యార్డ్‌లోని తడి, పొడి చెత్తలను వేరు చేయిస్తున్నామని, కూరగాయలు పలు తడి చెత్తల ద్వారా కంపోస్టు ఎరువులను తయారయ్యే విధంగా చేస్తున్నామన్నారు.అలాగే పొడి, తడి చెత్త లోని ప్లాస్టిక్ వస్తువులను, కవర్లను వేరు చెయిస్తున్నామన్నారు. తడి, పొడి చెత్తలు రెండు కలిపి వేయడం వల్ల వాటిని రిసైకిల్ చేయలేకపోతున్నామన్నారు.ప్రజలు కూడా తమ ఇంట్లోనే తడి, పొడి చెత్తని వేర్వేరుగా ఇవ్వాలని, డంపింగ్ యార్డు సమస్య పూర్తిగా కట్టడి చేయాలన్నా, చెత్తని రిసైకిల్ చేయాలన్నా ప్రజల సహకారం కూడా పూర్తిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు వేంకట రమణ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



డీఏవీ పాఠశాలలో ఇంటిగ్రేటెడ్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-నాగర్జున సాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని డీఏవీ ఉన్నత పాఠశాలలో ఇంటిగ్రేటెడ్ ఎగ్జిబిషన్ గురువారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనకు తెలంగాణ స్థానిక జెన్కో ఎస్ఈ బి. రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఎగ్జిబిషన్లో సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలతో పాటుగా తెలుగు సాంస్కృతిక ప్రదర్శన, హిందీ భాషా ప్రదర్శన, గణితానికి సంబంధించిన రకరకాల మోడల్స్, ఆంగ్ల భాషకు సంబంధించిన వ్యాకరణ విశేషాల ప్రదర్శన, సాంఘిక శాస్త్రానికి అనుగుణమైె వాటర్ ప్యూరిఫికేషన్, భూకంప లేఖిని లాంటివి విద్యార్థులు ప్రదర్శించారు.అద్భుతమైన ప్రతిభను చూపించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు . పి వాసుదేవ్ , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు తెలపాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని గ్రామపంచాయతీల్లో వార్డుల వారీగా వెలువరించిన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఇన్‌చార్జి ఎంపీడీవో రమేష్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు, సందేహాలు ఉంటే ఈనెల 13 సాయంత్రంలోపు అభ్యంతరాలను దరఖాస్తు రూపంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పి.కరుణాకర్‌రావు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సీఎం కప్‌తో గ్రామీణ క్రీడాకారుల గుర్తింపు

నవతెలంగాణ-దామరచర్ల

గ్రామీణ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్పును నిర్వహిస్తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. గురువారం బాలికల జిల్లా టీం ఎంపిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తిని పెంచుకోవాలని, పాఠశాల స్థాయిలో అనేక మేలుకువలు నేర్చుకుని క్రీడా పోటీలలో ప్రతిభ చాటి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కాబడి రాష్ట్ర కోకో సబ్ జూనియర్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్న మండల కేంద్రానికి చెందిన నూకల వైశాలిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండా వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పి నాగలక్ష్మి, కే రామ్ రెడ్డి, ఎండి షమీం అక్తర్, సతీష్, రాము, నాగేశ్వరరావు, స్వాతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



అధికారులు ఆలస్యం చేయకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతాన్ని చూసి వెంటనే కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామం వద్ద ఉన్నటువంటి ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం మండల పరిధిలో ఉన్న ఆయా పారు బాయిల్డ్ రైస్ మిల్లల్లో ఉన్న ధాన్యం నిలువలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐకి డెలివరీ చేయాలని మిల్లర్లకు సూచించారు.రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు విషయంలో నల్లగొండ జిల్లా ముందుందని ఎఫ్‌సిఐకి బియ్యం తరలించడంలో, ఆక్షన్ ప్యాడి డబ్బులు చెల్లించడంలో కూడా జిల్లా ముందున్నన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ హరీష్, దేవరకొండ డిటిసిఎస్ హనుమంత్ శ్రీనివాస్ గౌడ్, సైదులు, సీఈవో తిరుపతిరెడ్డి, మిల్లర్లు, సెంటర్ ఇన్‌చార్జిలు, పాల్గొన్నారు.

'ఎత్తిపోతల నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం'

నవతెలంగాణ- వేములపల్లి



ఎత్తిపోతల పథకాలు నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ వైస్ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎల్ 16 ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 10 లిఫ్టులు ఉండగా ఎల్ 13, ఎల్ 16, ఎల్ 15 ఎత్తిపోతల పథకాలు అధికారుల నిర్లక్ష్యానికి గురవుతున్నాయి అన్నారు. దీనివల్ల పూర్తి స్థాయిలో పంట సాగు కావడం లేదన్నారు. ఎత్తిపోతల పథకాలకు ప్రత్యేక శాఖ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఎన్ఎస్పీ, ఐడి సీఐబీ అంటూ పొంతన లేని శాఖల పేర్లు చెబుతూ అవగాహన లేని అధికారులను నియమించడంతో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. తిమ్మారెడ్డిగూడెం, వేములపల్లి, మొలక పట్నం, వచ్చారుగడ్డ గ్రామాల పరిధిలోని రైతులకు నీరందించే ఎల్ 16 ఎత్తిపోతల పథకం ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు నోచుకోకపోవడంతో రెండు నెలలుగా రైతులకు నీరందడం లేదన్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే తమకు సంబంధం లేదని రైతులే ఖర్చులు భరించి మరమ్మతులు చేయించుకోవాలని చెబుతున్నారని చెప్పారు. ప్రభుత్వమే మరమ్మతు చేసి లిఫ్ట్ నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు చిరుమళ్ళ బిక్షం, చంద్రయ్య, రేనయ్య, పిచ్చిరెడ్డి, రేణుక, రైతులు పాల్గొన్నారు.

దేశ సమగ్రాభివృద్ధికి శాస్త్రీయ పరిశోధనలు అవసరం

- ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



భారత దేశ సమగ్రాభివృద్ధికి స్పృహ శాస్త్రీయతతో కూడిన పరిశోధనలు అవసరమని ఎంజి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్. పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో యువ అధ్యాపకులు పరిశోధకులకు రిసర్చ్ మెథడాలజీ పై పది రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఉపకులపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధికి సామాజిక స్థితిగతులపై అవగాహన స్పృహ శాస్త్రీయమైన పరిశోధనల అవసరాన్ని గుర్తు చేశారు. అత్యధిక జనాభా వైవిధ్య భరితమైన దేశ స్థితిగతుల అనుసారం పరిశోధనలు సైతం అదే స్థాయిలో జరగాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్లను సమర్ధవంతంగా పరిష్కార మార్గాలను చూపాల్సిన బాధ్యత ఉన్నత విద్యాలయాల పై ఉందన్నారు. దేశ నలుమూలల నుండి అధ్యాపకులను, పరిశోధకులను భాగస్వాములను చేయడంతో పాటు నిష్ణాతులైన ఉపన్యాసకులను ఆహ్వానించడం విశ్వవిద్యాలయానికి ఒక శుభ పరిణామం అన్నారు. అనంతరం కోర్సు కోఆర్డినేటర్ ఎం జి యు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి కార్యక్రమంలోని చర్చించబోయే అంశాలను వివరించారు. అనంతరం పరిశోధన ప్రాముఖ్యతను వివరించారు. ఆచార్య రామ్ లాల్ ఎన్ఐటి వరంగల్ ఆచార్యులు పరిశోధనా అంశాల ఎంపికలో మెలకువలు, పరిశోధన పద్ధతులపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కోర్సు కో కోఆర్డినేటర్ డా మిర్యాల రమేష్ , కళాశాల ప్రిన్సిపాల్ డా మారం వెంకట రమణారెడ్డి, కే అరుణప్రియ, డా లక్ష్మీ ప్రభ, డా శ్వేత, డా ప్రవళిక, డా సురేష్ రెడ్డి, డా జ్యోతి, తదితర అధ్యాపకులు పరిశోధకులు పాల్గొన్నారు.

విద్యారంగ బలోపేతమే లక్ష్యం

- రగ్గులు పంపిణీ చేసిన మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి

నవతెలంగాణ -పెద్దవూర



విద్యా రంగం బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో సంక్షేమ వసతి గృహాల్లో నివాసముంటున్న 480 మందికి,మండలం కేంద్రం లోఉన్న వివిధ వసతి గృహాలలో వున్న 2200 మంది కవిద్యార్థులకు. ఎమ్మెల్యే సొంతంగా3లక్షలతో విలువ గల రగ్గులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షే మంలో రాష్ట్రంలోనే సాగర్ నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపడానికి ఎమ్మెల్యేజయవీర్ తనవంతుగా కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది కర్నాటి లింగారెడ్డిని, హాలియ మార్కెట్ చైర్మెన్ శేఖర్ రెడ్డిని ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి,మండలం అధ్యక్షులు పబ్బు యాదగిరి,మహిళా అధ్యక్షురాలు చామల సువర్ణ భాస్కరెడ్డి,మాజీ జెడ్పీటీసి అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి,నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు,మండల ఓబీసీఅధ్యక్షులు ఉంగరాల శ్రీనివాస్,మహిళాఅధ్యక్షురాలు చామల సువర్ణ,యువజన కాంగ్రెస్ మాజీ మండలయూత్ అధ్యక్షులు కిలారిమురళీ కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు రేపాకుల సాయి కుమార్, తిరుమల నాథ స్వామి ఆలయ చైర్మెన్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల ఎస్ సీ అధ్యక్షులు దండు బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు...

పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పెండింగ్‌లో ఉన్న బిల్లులు, వేతనాలు, గుడ్ల బిల్లులు వెంటనే చెల్లించి అప్పుల బాధ నుండి కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ పభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కనగల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, మోడల్ స్కూల్ లోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకంలో ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి కార్మికులకు సకాలంలో బిల్లులు రాక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక అనేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో బిల్లులు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇచ్చే గుడ్డు ధరకు రెండు గుడ్లే రాకపోగా వారంలో మూడు గుడ్లు పెట్టమని పెట్టకపోతే రాజీనామా కాగితం రాసి ఇవ్వమని ఫుడ్ కమిటీ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కార్మికులను భయాందోళనలకు గురి చేస్తున్నారని, ఇది సరైనది కాదని అన్నారు. ఈ నెల16, 17 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే 48 గంటల మహా ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు చిత్రం జగదాంబ, చిత్రం మాధవి, చిత్రం ఇంద్ర, రొయ్య నిర్మల, పందుల భాగ్యమ్మ, మేదరి మల్లమ్మ, చిత్రం శ్యామలత, నేతకాని విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకుని తండాలో మహా అన్నదానం

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

మండలంలోని నాయకుని తండాలో శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తులకు గ్రామ పెద్దల సహాయ సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిచ్యాలు నాయక్, నాగేందర్ నాయక్, దేవుజా నాయక్, మధు నాయక్, స్వామి నాయక్, బాలు నాయక్, శ్రీను నాయక్, రంగసాయి, పాండు నాయక్, కొండా నాయక్, మోతి నాయక్, మునినాయక్, చినియా నాయక్,ముని, స్వాములు బాలు, రమేష్, శంకర్, ముని, రంగసాయి,నరేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వయంగా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీ అధికారులు నిర్వహిస్తున్నారు. వారి వెంట ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎమ్మార్వో వాజిద్అలీ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో అనంతగిరి చిలుకూరు మండలాలకు నూతనంగా ఏర్పాటుచేసిన అంబులెన్స్‌లను నీటిపారుదలశాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, టీపీసీసీ డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, కేఎల్ఎన్ ప్రసాద్, బ్రహ్మం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- **కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

నవతెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్



గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు 49 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోదాడ రీజినల్ పరిధిలో 19, సూర్యాపేట రీజినల్‌లో 30 పరీక్ష కేంద్రాలలో మొత్తం 16857 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్‌లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్టుతో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చే సుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ విధించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గ్రూప్-2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా (49) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, (16857) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఈ నెల 15 ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు 16 ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం.5:30 వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 163 బియస్ యస్ యస్ సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు.పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు,. కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఎలాంటి అవసారానకైన టీజీపీఎస్ ఇ హెల్ప్ లైన్ కాల్ సెంటర్ నెంబర్ 040- 67445566, 040-222335566. కంట్రోల్ రూమ్ నెంబర్ 040-24746887,040-24746888. ఈ నంబర్లకు సంప్రదించాలని తేలిపారు.

గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ**

నవతెలంగాణ-సూర్యాపేట



గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు గురుకుల పాఠశాలలు కళాశాలలను ఎస్ఎఫ్ఐ బృందం ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలకు పక్కా భవనాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని పేర్కొన్నారు. ఒక ప్రాంతంలో మంజూరైన గురుకులం అక్కడ సొంత భవన నిర్మించకపోవడం, అద్దె భవనాలు దొరకక పోవడంతో ఇతర ప్రాంతాలకు మార్చాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఎస్సీ గురుకులంలో వాటర్ ట్యాంక్ లేకపోవడంతో డైరెక్ట్ మోటార్ సహాయంతో విద్యార్థులు నీటిని వాడుకుంటున్నారని తెలిపారు. దీంతో పాఠశాల సమయానికి స్నానాలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పాఠశాలలో డ్రైనేజీ బయటకు వెళ్లేందుకు పైప్ లైన్ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉంటుందన్నారు . సరిపడ తరగతి గదులు లేవని హాస్టల్లు, తరగతికి ఒకే రూమ్‌ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకుంటున్నారని పేర్కొన్నారు. ఐదు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు తరగతి గదిలో బెంచీలు లేకపోవడంతో కింద కూర్చొని పాఠాలు వింటున్నారని ఆయన విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం డైట్ బిల్లులను పెంచిందని అవి సరిగ్గా అమలయ్యేలా ప్రభుత్వం చొరవ చూపించాలన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందించాలన్నారు. టెండర్ తో గురుకులాల కు సరుకులు సరఫరా చేస్తున్నా వారు నాసిరకమైన ఆహార పదార్థాలు ఇవ్వకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చలికాలం అయినందున విద్యార్థులకు వేడి నీటిని,స్వెటర్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, జిల్లా నాయకులు శ్రీను నాయక్, వినయ్, శ్రవణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన అభ్యుదయ యువజన సమైక్య యూత్ సభ్యులు వనమాల వెంకన్న-ధనలక్ష్మి భార్యాభర్తలు ఇరువురు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ మేరకు అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో వారి పిల్లలకు రూ.16000 ఆర్థిక సాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్, మాజీ అధ్యక్షులు దయా యాదవ్, పయ్యంల హనుమంతు, ఉపాధ్యక్షులు కారుపోతుల సంతోష్ కుమార్, కొడిదల రాజు, ఎస్.కె మక్బుల్, బేతు ప్రవీణ్, దోర్నాల కృష్ణ, నక్క మురళి, పాక మహేష్ నక్క మహేష్, ఇట్టబోయిన నాగరాజు, నక్క మల్లేష్, కొల వేణు, గొడుగు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం అదనపు తరగతుల సమయంలో స్నాక్స్ ఏర్పాటుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేయడం కోసం కాంగ్రెస్ యువ నాయకులు బద్దం ప్రవీణ్ రెడ్డి రూ.4000తో బిస్కెట్లు ఇతర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్యసించిన వారు విద్యార్థుల కోసం గ్రామ గ్రామాన దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు స్నాక్స్‌తో పాటు పలు సౌకర్యాలు అందించి విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత బద్దం ప్రవీణ్‌రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు తంగెళ్ల లక్ష్మీకాంతరెడ్డి జలగం మల్లేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

'అన్నదానం మహాదానం'

నవతెలంగాణ కోదాడరూరల్

అన్నదానం మహాదానమని బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని సన్నిధానంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి అన్నదాతగా విచ్చేసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్ని సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడుని అభినందించారు. స్వాములు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దమ్ము చక్రాలతో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు: ఎస్సై

నవతెలంగాణ-గరిడేపల్లి



రైతులు దమ్ము చక్రాలతో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ఎస్సై చలికంటి నరేష్ హెచ్చరించారు. గురువారం కల్మల్ చెరువు గరిడేపల్లి రహదారిపై దమ్ము చక్రాలతో వస్తున్న రైతులకు ఆయన అవగాహన కల్పించారు. దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని, రైతులకు అవగాహనలేక రోజూ పొలాలకు దమ్ము చక్రాలు తగిలించుకొని ట్రాక్టర్‌పై వెళ్తుండడంతో రోడ్లు ధ్వంసమవు తున్నాయన్నారు. గరిడేపల్లి మండలంలో రైతుల కోసం నూతనంగా నిర్మించిన కల్మలచెరువు, గరిడేపల్లి మరియు కుతుబ్ షా పురం వెలిదండ మరియు ఇతర రహదారులలో దమ్ము చక్రాలతో తిరగడం వల్ల రోడ్డు దెబ్బతింటుందని, కోట్ల రూపాయలతో ప్రభుత్వం నిర్మించిన రోడ్లు దెబ్బతింటాయని ఇకనైనా రైతులు దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావడం తగ్గించాలని లేకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పాలకి అర్జున్ విగ్రహానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలోని మాజీ సర్పంచ్ పాలకిఅర్జున్ విగ్రహ ఏర్పాటుకు టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు, మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, వెంకటచారి, పాలకి సురేష్, పత్తిపాక వెంకటేశ్వర్లు, జక్కుల నరసింహారావు, గద్దల వెంకటేశ్వర్లు, కుక్కు కృష్ణ, ఒగ్గు నాగేంద్ర బాబు, ఖలీల్, షఫీ పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలు గురువారంతో ముగిశాయని ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగా కబడ్డీ, వాలీబాల్స్ సెలక్షన్ నిర్వహించారు. ఈ సెలక్షన్ లో క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో ఎంఈఓ, ఎస్సై అంతిరెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి లు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో ఏదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ఆర్గనైజర్ పీడీలు, జై హనుమాన్ స్పోర్ట్స్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి పాల్గొన్నారు.

'నర్సింహారావు మృతి బాధాకరం'

నవతెలంగాణ-మునగాల

మండలంలోని గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి భర్త కొండపల్లి లక్ష్మీ నరసింహారావు (73)అకాల మృతి బాధాకరమని ఆ గ్రామ మాజీ సర్పంచ్ చందా నాగేశ్వరమ్మ, చంద్రయ్య అన్నారు. గురువారం నర్సింహారావు భౌతిక కాయాన్ని కొక్కిరేణి సింగిల్ విండో చైర్మెన్ చందా చంద్రయ్య, కొక్కిరేణి, గణపవరం, ఎత్తిపోతల పథకాల చైర్మన్లు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పోతుగంటి సోమేశ్వరరావు, సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు నర్సింహారావు విఆర్ఓగా వివిధ హోదాల్లో పనిచేశారని కొనియాడారు. నివాళ్ళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షులు దేవరం వెంకటరెడ్డి, ధనకన మహాలక్ష్మి పార్‌బాయిల్డ్ ఇండస్ట్రీ మేనేజింగ్ పార్టనర్స్ పోతుగంటి సోమేశ్వరరావు, పోతుగంటి వెంకటాద్రి, పోతుగంటి శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి వెల్పుల అంజయ్య వున్నారు.

ఇండ్లు దగ్ధమైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి**

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామపరిధిలోని బుడిగ జంగాల కాలనీకి చెందిన కడవంచి సాయమ్మ, గంగమ్మ, పర్వతం లక్ష్మమ్మ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి దగ్ధమైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి అన్నారు. బాధిత కుటుంబాలను గురువారం ఆయన పరామర్శించి మాట్లాడుతూ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని పక్కాగృహాలు నిర్మించాలని, వారి ఇండ్లలో ఉన్న బంగారం, వస్తువులు, దుస్తులు, బియ్యం పూర్తిగా మంటల్లో దగ్ధమైన కుటుంబానికి తక్షణమే వారి జీవనం గడవడం కోసం ప్రభుత్వం తక్షణ సహాయం వెంటనే అందించాలని, అలాగే వారికి రూ.20 లక్షలు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దగ్ధమైన వారి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పర్వతం నాగమ్మ, మల్లయ్య, నాగయ్య, రాములు, సోములు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు

బుడిగ జంగాలకాలనీకి చెందిన కడవంచి సాయమ్మ, గంగమ్మ, పర్వతం లక్ష్మమ్మ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి మూడు ఇళ్లు దగ్ధం కావడంతో వారిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు పరామర్శించి, నిత్యావసర సరుకులను, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలోనే బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేటట్టు చూస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, భిక్షంరెడ్డి, గద్దల నాగరాజు, విద్యాసాగర్, శ్రావ్య సుధీర్, నాయకులు, పాల్గొన్నారు.

తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం

- **మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్**

నవతెలంగాణ-తుంగతుర్తి



రేవంత్ రెడ్డి నేతృత్వంలో గారడి ప్రభుత్వం కొనసాగుతుందని, 6 అబద్దాలు 66 హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని, తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ మాజీ ఎంపీ, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ మోసపూరిత హామీలపై మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు మోసాలపై బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆక్షేపించారు. పాత పెన్షన్ స్కీమ్ జాడలేదు, 2 లక్షల ఉద్యోగాల ఊసు లేదు, మహిళలకు ప్రతినెల ఇస్తామన్న రూ.2500 ఏ ఒక్కరికి అందలేదన్నారు. ప్రతి ఎకరాకు రూ.15 వేలు, కవులు రైతులకు రూ.12 వేలు, షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద రూ. 1లక్ష, తులం బంగారం, ఇస్తామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కటి కూడా అమ లు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శులు మల్లెపాక సాయిబాబా, యశ్వంత్, మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, గ్రామ మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్ రావు, సంజీవరెడ్డి, గోపగాని రమేష్ గౌడ్, పులుసు వెంకటనారాయణ గౌడ్, అంబటి రమేష్, కత్తుల నరేష్, గుండగాని అంజయ్య, గుండ్ల సత్యనారాయణ, ఉప్పల లింగయ్య పెండెం యాదగిరి, రఫిక్, వివిధ గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి అంతం అందరి బాధ్యత

నవతెలంగాణ-పెన్‌పహాడ్



క్షయ వ్యాధి అంతం అందరి బాధ్యత అని హెల్త్ సూపర్వైజర్ భూతరాజు సైదులు అన్నారు. మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో గురువారం నిర్వహించిన క్యాంపులో 12 మంది అనుమానితుల నుండి తెమడ నమూనాలు సేకరించి వాటిని పరీక్ష నిమిత్తం పంపినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలుగా ఎడతెరిపిలేని దగ్గు తెమడ మరియు రక్తంతో కూడిన తెమడ, చాతి నొప్పి, సాయంత్రం పూట జ్వరం రావడం, నైట్ టైం లో నిద్రలో చెమట పట్టడం మొదలగు లక్షణాలు ఉంటే ఆరోగ్య సిబ్బందిని కలిసి తెమడ పరీక్షలు చేయించు కోవాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే వ్యాధి తొందరగా నయం అవుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ అనూష, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్ఎం ధనమ్మ, ఆశాలు సైదమ్మ ,గోవర్ధనమ్మ, సైదమ్మ, ఉపేంద్ర పాల్గొన్నారు.

యువత స్వయం కృషితో ఎదగాలి

- **వ్యాపార రంగంలో రాణించాలి డీఎస్పీ రవి**

నవతెలంగాణ-సూర్యాపేట



యువత స్వయం కృషితో ఎదిగి వ్యాపారంగంలో రాణించాలని డీఎస్పీ రవి అన్నారు. గురువారం స్థానిక విద్యానగర్‌లోని బ్లూసి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సుబ్బమ్మ పికిల్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నల్గొండ కు చెందిన యువకులు సింగపంగ శ్రవణ్, వంటెపాక రవి వర్మలు నల్గొండ పట్టణంలో పికిల్స్ వ్యాపారం ప్రారంభించి, తమ మూడవ బ్రాంచ్‌ను సూర్యాపేటలో ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. దుకాణ యజమానులు సింగపంగ శ్రవణ్, వంటెపాక రవి వర్మలు మాట్లాడుతూ తాము 2021లో నల్గొండలో సుబ్బమ్మ పికిల్స్, కారంపొడుల మొదటి బ్రాంచ్ ప్రారంభించి, రెండవ బ్రాంచ్ కూడ నల్గొండలో తమ మూడవ బ్రాంచ్ సూర్యాపేట విద్యానగర్ నందు ప్రారంభించినట్లు చెప్పారు. తాము వివిధ రకాల కూరగాయలతో తయారు చేసిన పచ్చళ్లను వినియోగదారులకు అందుబాటు ధరలో విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్, పసునూరి దినేష్ బాబు, విజయ కృష్ణ, సందీప్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమగ్రాభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

- **తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి**

నవతెలంగాణ-నూతనకల్



మహిళల సమగ్ర అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమ భావన సంఘాల గ్రూపులకు వడ్డీ లేని రుణంతో మహిళలకు అందజేసే పెరటి కోడి పిల్లల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద మహిళలకు ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించి, రుణాల ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. మహిళా సాధికారికకు బాటలు వేస్తుందనీ అన్నారు. 75 మంది మహిళలకు 1500 కోడి పిల్లలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో సునీత, డీపీఎం గోవింద్, మండల పశువైద్య అధికారి డాక్టర్ రవి కుమార్, ఏపీఎం రమణాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, సీసీ చిప్పలపల్లి సరస్వతి, ఇరుగు ముత్తయ్య, ఐకెపి సిబ్బంది బద్దం ఉదయ్ కిరణ్, బిఏఓలు కందుకూరి భాగ్యలక్ష్మి అనిల్, కళ్లెం సునీత లబ్ధిదారుల పాల్గొన్నారు.

తీయని వేడుకకు చక్కని వేదిక గండూరి గార్డెన్స్

- **పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
- **క్లాత్ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్**
- **బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి ప్రకాష్**

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రతి ఇంట్లో జరిగే తీయని శుభకార్యాల వేడుకలకు గండూరి గార్డెన్స్ అండ్ ఫంక్షన్ హాల్ వేదిక అవుతుందని జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి ప్రకాష్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని వల్లభాపురం సమీపంలో ఎచర్ల ముత్యాలమ్మ దేవాలయం వద్ద నూతనంగా నిర్మించిన గండూరి గార్డెన్స్ అండ్ ఫంక్షన్ హాల్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. తమ తల్లిదండ్రులు గండూరి రామస్వామి, జానకమ్మల ఆశయం మేరకు గ్రామీణ ప్రాంతాల ప్రజలు శుభకార్యాల కోసం అనువుగా ఉండేలా ఈ ఫంక్షన్ హాల్ను రూపొందించడం జరిగిందన్నారు. వల్లభాపురం సమీపంలోని ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేలా అందుబాటు ధరల్లో ఫంక్షన్ హాల్ను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాల్స్ ఉండాలనే సదుద్దేశంతో ఇక్కడ ఫంక్షన్ హాల్ నిర్మించడం జరిగిందన్నారు. తమ ఇంటిలో శుభకార్యాలు చేసుకునేందుకు వీలు లేకుండా ఉన్న వారు ఫంక్షన్ హాల్ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గండూరి ప్రభాకర్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్, చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, ఎలుగూరి చంటిబాబులతో పాటు వస్త్ర వ్యాపారులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం



- **ఇరుముడి నాడే ఇల్లు దగ్ధం.. లక్షల విలువైన ఆస్తి నష్టం**

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన పట్టణంలోని సాయినగర్‌లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన తొగరు సైదయ్య సూర్యాపేటలోని ఓ ప్రయివేట్ కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఇటీవల అయ్యప్ప మాల ధరించి మండల దినములు పూర్తి అవ్వడంతో గురువారం సూర్యాపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శబరి వెళ్లడం కోసం కుటుంబ సమేతంగా సూర్యాపేట వెళ్లారు. తమ నివాసంలో విద్యుత్ ఘాతం జరిగి విపరీతమైన మంటలు చెలరేగి పొగలు బయటకు రావడంతో స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి, పోలీసులకి, ఇంటి యజమానులకు సమాచారం అందించారు. అప్పటికే ఇంట్లో ఉన్న టీవీలు, ఫ్రిడ్జ్, సీలింగ్, తలుపులు, కిటికీలు, సోఫాలు, మంచాలు, ఏసీతో పాటు అనేక సామగ్రి కాలిపోయినాయి. ఘటనా స్థలానికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేలోపే మొత్తం సామగ్రి కాలిపోయింది. హుటాహుటిన వచ్చిన సైదయ్య ఆయన కుటుంబ సభ్యులు రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు మొత్తం కాలి బూడిద అయిందని తెలిపారు. సుమారు రూ.30 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్
పిడుగురాళ్ళ వారి కోర్టు లో
O.S. నెం:178/2021

వాది : తేలుకుట్ల శ్రీ నివాస రెడ్డి
ప్రతివాదులు: కాళంగి పవన్ వగైరా
1వ ప్రతివాది: కాళంగి పవన్ S/o లేటు శివన్నారాయణ
2వ ప్రతివాది : కాళంగి సుజాత W/o లేటు శివన్నారాయణ. ఇద్దరిదీ సాకిని: రఘునాథపల్లి గ్రామం, మఠంపల్లి (మం), సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం

పై నెంబరు లో వాది దావా భాకీ రాబట్టు నిమిత్తం ప్రతివాది పై దావా చేసి యున్నందున "పై ప్రతివాదులకు సమన్లు నిమిత్తం 3-01-2025 కి వాయిదా వేసి యున్నారు. కావున సదరు తేదీన ప్రతివాదులు స్వయంగా లేదా తమ అడ్వకేట్ ద్వారా పై వారి కోర్టులో ఉ : 10.30 గం.ల నుండి హాజరులోవుండి తమ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిఎడల ప్రతివాదుల పరోక్ష ముందు దావా తీర్మానించబడునని తెలియ చేయడమైనది..

వాయిదా: 3-01-25.

యతిరాజు వెంకటేశ్వర్లు
అడ్వకేట్,
పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
PIN: 522413
cell: 7981373694

సేవాదృక్పథంతో ప్రజలకు సేవలందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో ప్రజలకు సేవలు అందించాలని ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఆజాద్‌నగర్ సూర్య ల్యాబ్ దగ్గర కేపీ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన రాకేష్ డెంటల్ హాస్పిటల్‌ను నిర్వాహకులు కే జోసఫ్, డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సుబ్బారావు, టీజీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్ పాల్గొని హాస్పటల్‌ను ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో అధునాతన పరికరాలతో రాకేష్ డెంటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటుచేసిన హాస్పిటల్స్ సేవలను సద్వినియోగం చేసుకొని పళ్ళ సమస్యలను లేకుండా మంచి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని తెలిపారు. హాస్పటల్‌నిర్వాహకులు ఈ కార్యక్రమములో వైద్యులు సూర్యనారాయణ, శ్రీనివాసరావు సురేష్ కుమార్, శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్ వెర్నేని బాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పార సీతయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ, గంధం యాదగిరి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పాస్టర్లు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడికి పాల్పడిన మోహన్ బాబు కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ శ్రీకాంత్, కార్యదర్శి కలకొండ సంజీవ మాట్లాడారు. విధి నిర్వహణల ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడం అమానుష చర్య అన్నారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులో సిలివేరు వీరేశం, పందుల నరసింహ, కొండ శ్రీనివాస్, చిలువేరు అంజయ్య, పాలకుర్ల యాదయ్య, ఎస్ కె పాశ, చిలువేరు రమేష్, చిలువేరు సంజీవ, బాకారం నాగరాజు, ఉప్పల వెంకటేష్, గంగాపురం సాయి, వివిధ పార్టీల నాయకులు సికిలమెట్ల వెంకటేశం, పాండురంగ నాయక్, కొండ నవీన్ పాల్గొన్నారు.

క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



క్రీడలు శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని ఆలేరు తహసిల్దార్ అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు, మండల విద్యాధికారి ఏ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య క్రీడలను ప్రారంభించారు. మండల అభివృద్ధి అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్, ఎస్ఐ రజనీకర్ మాట్లాడుతూ ,ఆలేరు మండల క్రీడాకారులు జిల్లా స్థాయిలో మంచి పేరు తేవాలని కోరారు. మండల ,మున్సిపాలిటీ నుండి పరిధిలో 300 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు క్రీడల నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ లక్ష్మీ మేనేజర్ శారద, ఉపాధ్యాయులు నాగయ్య, మధుసూదన్, జోసెపు, చంద్రకుమార్, సందీప్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో 75 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

● కలెక్టర్ హనుమంతరావు


భువనగిరి కలెక్టరేట్..

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇంటర్మీడియట్‌లో 75 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. అనంతరం జిల్లా వైద్య అధికారి మాట్లడుతూ టేలీ మనస్ గురించి వివరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ర్యాగింగ్, డ్రగ్స్ మీద అధ్యాపకులకు, ప్రిన్సిపాల్ కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిస కాకుండా ఎలా అవగాహన కల్పించాలో కళాశాల ప్రిన్సిపల్ కు అవగాహన కల్పించారు. టెలి మానస్ ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండడానికి టెలిమానస్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి మార్కులు వచ్చే విధంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు. మొదటి, రెండవ సంవత్సరంలో చదువుతున్న అన్ని కోర్సుల విద్యార్థులకు టెస్ట్‌లను నిర్వహించాలని, వాటిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థుల ప్రతిభను పర్యవేక్షించాలని తెలిపారు. ఇంటర్ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కళాశాలల అధ్యాపకులతో సమావేశాలను నిర్వహించారు.ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రిన్సిపల్‌లకు అవగాహన కల్పించారు. హాస్టల్స్ చదివే పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్, జిల్లా ఇంటర్మీడియట్, నోడల్ అధికారి రమణి, బీసీ సంక్షేమ అధికారి యాదయ్యలు పాల్గొన్నారు.

విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

భువనగిరి: ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, భావి శాస్త్ర వేత్తలుగా తీర్చి దిద్దాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన-2024-25 మరియు జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డు ప్రదర్శన -2023-24 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతోపాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. జిల్లా వైజ్ఞానిక సదస్సులో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సైన్సు ఫెయిర్‌లో 95 ఇన్స్పైర్ ప్రాజెక్ట్‌లు, 190 బాల వైజ్ఞానిక ప్రాజెక్ట్‌లు ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ, సహాయ సంచాలకులు ప్రశాంత్ రెడ్డి, జిల్లా సైన్సు అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.


భువనగిరి..

దేవాలయ పునఃప్రారంభం, విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని ఖిలాగుట్ట సంతోషిమాత సీతారామాంజనేయ స్వామి దేవాలయం పునఃప్రారంభం, ఆంజనేయ స్వామి నూతన విగ్రహన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నరసింహ, కౌన్సిలర్లు దేవాలయ కమిటీ పాల్గొన్నారు.

మహా పడిపూజలో..

మచ్చ మాలతి నరసింహగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ఖైరం కొండ వెంకటేష్, పడిగెల ప్రదీప్, మాజీ మార్కెట్ చైర్మెన్ తాడూరి నరసింహ, టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకట్, కోనూర్ ఎంపీటీసీ పాశం శివానంద్, యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ మంగ ప్రవీణ్, అసెంబ్లీ ప్రెసిడెంట్ వాసుదేవ రెడ్డి బెండ శ్రీకాంత్ చల్లగురువుల రఘుబాబు ఉడుత కార్తీక్ ఎంపీపీ నిర్మల పాల్గొన్నారు.



నేడు యాదాద్రికి హర్యానా గవర్నర్ రాక

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నేడు (శుక్రవారం) యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:30 గంటలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర్సింహస్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1:00 గంటకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల - కాచారం గ్రామం, ధర్మారెడ్డి గూడెం మండల్, యాదాద్రి జిల్లాలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టడీ కిట్లు పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 03:30 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరా దేవస్థానం, మానెపల్లి హిల్స్, జిల్లాలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని కునూరు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను యాదాద్రి భువనగిరి జిల్లా (రెవిన్యూ) అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి దినాకర్, కునూరు గ్రామపంచాయతీ కార్యదర్శి, మాజీ ఎంపిటిసి పాశం శివా నంద్‌లు పాల్గొన్నారు.

నిత్య అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాములకు 22వ రోజు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం గురువారం బొంగు రాజు గౌడ్-ప్రశాంతి దంపతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వకులు తొర్పునురి నరసింహ గౌడ్ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ ఐతగొని శ్రీను గౌడ్ సొవ్వాజు మల్లేష్ చారి కళ్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ పోల్దాస్ రాజు మారగొని గణేష్ గౌడ్ చెరకు రాము గౌడ్ పాశం భరత్ పబ్బు శ్రీకాంత్ మలిగె రవి తోర్పునూరి మల్లేష్ గౌడ్ మేకల అనిల్ దేశగొని రాజు సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్ జగన్ చెరకు రాకేష్ మలిగె సాయి మార్గం శేఖర్ మోహన్ కృష్ణ మాదగోని స్వామి హర్ష శేకర్ రెడ్డి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

సీఎం కప్ బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-మోటకొండూరు



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ గ్రామీణ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ అధికారి నామ శ్రీధర్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్న పౌరులకు విద్యార్థులకు అభినందనలు తెలిపి క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఎదుగుదల ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర,ఎమ్మార్వో శాంతలాల్, ఎంపిఓ చంద్రశేఖర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కలకోటి రాజగోపాల్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,అండాలు, గండ మల్ల విశ్వరూపం, నాతి మల్లేషం, చొల్లేటి శ్రవణ్ కుమార్, ఎండీ ఫరూఖ్, బొట్ల శ్రీలత, రమేష్‌లు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మెన్ పదవి ఎస్సీలకు కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మార్కెట్ కమిటీ ఎస్సీ రిజర్వేషన్ అయినందునే ఇప్పటివరకు నియమించడం లేదని ఎమ్మార్పీఎస్ యాదాద్రిభువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ గురువారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడిచిన చౌటుప్పల్ మార్కెట్ కమిటీని ఈ ప్రాంతంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యేకు దళితులు అంటే గౌరవం ఉంటే మార్కెట్ కమిటీని వెంటనే భర్తీ చేయాలని కోరారు. మంత్రులు దీనిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ అయ్యప్ప దేవాలయంలో పదునెట్టంబడి మహా పడిపూజను దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించారు. మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి కరకమలముల చేత నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి వారి పదునెట్టాంబడి పూజ నిర్వహిస్తే భక్తులు తెలిసి తెలియక చేసిన తప్పు ఒప్పులను నుండి మానవుడు స్వామి దయతో విముక్తి పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ 18 వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ గురుస్వామి గురుస్వాములు శంకర్ చింతల సాయిలు ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్, కంచరకుంట్ల శశికాంత్,బోరెం రాజశేఖర్ రెడ్డి, గుత్తికొండ సుధీర్ కుమార్ కిలారి వెంకటరమణ ఉస్కగుల నాగరాజుగౌడ్ బొడ్డు రాజేందర్ రెడ్డి బోరేం దయాకర్ రెడ్డి రామకృష్ణ దేప అనిల్ పల్సం రాజేష్ గౌడ్ పాశం కృష్ణ పాలమకుల అశోక్ దోర్నాల పాండు కడారి నరసింహ పాల్గొన్నారు.

15న సీపీఐ(ఎం) బహిరంగ సభ

● పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం


తుర్కపల్లిలో..

నవతెలంగాణ-తుర్కపల్లి

ఈ నెల 15న చౌటుప్పల్‌లో జరిగే జనజాతర బహిరంగసభను జయప్రదం చేయాలని కోరుతూ తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో పత్తిపాటి రామణాకర్ దర్శకత్వంలో తీసుతున్న షార్ట్ ఫిలింను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ నిర్వహించే ఈ బహిరంగ సభలో ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆధునిక కాలంలో ప్రజలను, యువతను చేరుకోవడం కోసం షార్ట్ ఫిలింను తీస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల నాయకులు కొక్కొండ లింగయ్య తలారి మాతయ్య తుటి వెంకటేశం కోట నాగరాజు మంత్రి నరసింహ కోట బిక్షపతి సిహెచ్ దానయ్య భగవంతు బాలయ్య లక్ష్మి భారతమ్మ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

మోటకొండూరు: చౌటుప్పల్‌లో ఈ నెల 15న నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభ బహిరంగ సభను జయప్రదం చేయాలని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు బొలగాని జయరాములు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలో ప్రజా సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని ఈ సభకు పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి వివిధ నాయకులు పాల్గొంటున్నారన్నారు. కావున మహా సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, మండల కమిటీ సభ్యులు వడ్డేబోయిన మహేందర్, బందెల పోచయ్య, కొల్లూరి సుధాకర్, చెర్కు అనిల్, దూడల శ్రీనివాస్, కొల్లూరి రమేష్, బైరపాక


మోటకొండూరు..

సర్వయ్య, వంగపల్లి సాయిలు, మొగిలిపాక నర్సింహ పాల్గొన్నారు.

భువనగిరి: ఈ నెల 15, 16, 17వ తేదీలలో చౌటుప్పల్‌లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ గురువారం విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభను ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటాలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నట్లు వారు తెలిపారు. నిరంతరం పేదలు వికులాంగుల కార్మికులు కర్షకులు ఎదుర్కొంటున్న


భువనగిరి..

సమస్యలపై గత మూడు సంవత్సరాల కాలంలో సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నిర్వహించిందని అనేక చోట్ల పేదల ఇండ్లస్థలాల కోసం రేషన్ కార్డుల కోసం వృద్ధులు, వికలాంగుల, వితంతుల, పెన్షన్లు కోసం కూలి రేట్ల కోసం ఇతర హక్కుల కోసం నిర్వహించిన పోరాటాలను ఒకసారి నెమరు వేసుకొని భవిష్యత్తు మూడు సంవత్సరాల కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిర్వహించవలసిన పోరాటాలను నిర్మించుకునే లక్ష్యంతో ఈ మహాసభ లు జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో పేదల ఇండ్ల ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు అమలు చేయాలని అనేక సమస్యలపై ఈ మహాసభలో పలు తీర్మానాలు ఆమెదు ఇచ్చాటటు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్ బొల్లపెల్లీ స్వామి కొత్త లలిత పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: 15న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జన జాతర బహిరంగ బహిరంగ సభను జయప్రదం చేయాలని పోచంపల్లి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి అన్నారు . గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగే జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని జరిగే ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఐ(ఎం) నిరంతరం ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ అని మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారని ఆ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి భవిష్యత్తులో సమస్యలపై పోరాటాల కార్యచరణను రూపొందించుకున్నట్లు వారు తెలిపారు. ఈనెల 15వ తేదీన చౌటుప్పల్‌లో జరిగే జనజాతర బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాలమ్మ, నాయకులు సిల్వర్ లాలయ్య, లక్ష్మయ్య యాదగిరి, కృష్ణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ఈనెల 15న జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ప్రచార వాల్పోస్టర్‌ను విడుదల చేశారు. ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాస్ చారి మాట్లాడారు. సీపీఐ(ఎం) పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని, పేదలకు భూములను పంచాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) మహాసభలను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కృష్ణ, శాఖ కార్యదర్శి ఉడుత గాలయ్య, దోనూరు బుచ్చిరెడ్డి, దోనూరు లక్ష్మారెడ్డి, దోనూరు భాస్కర్ రెడ్డి, కె మల్లేశం, గణం సత్తయ్య, చెరుకుపల్లి బజారు, రొమ్ముల గాలయ్య, కోడూరు మల్లేశం, అంజయ్య, కొమ్ము జంగమ్మ, ఉడుత పద్మ పాల్గొన్నారు.

గాయపడిన ఆశావర్కర్‌కు పరామర్శ



నవతెలంగాణ మోత్కూర్

ఈ నెల 9న హైదరాబాద్‌లో ఆశావర్కర్ల వేతనాల పెంపుకై రాష్ట్ర వైద్య ఆరోగ్య కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన ఆశా వర్కర్‌లను పోలిసులు అరెస్టు చేసి, దాడి చేయడంతో మోత్కూరుకు చెందిన ఎస్‌కె రహీంబి గాయపడింది దీంతో గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆమెను వారి నివాసంలో పరామర్శించారు. గాయపడిన రహీంబికి రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. మాజీ సర్పంచ్ బయ్యాని పిచ్చయ్య వెయ్యి సాయం అందజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి, మాజీ రైతుబంధు అధ్యక్షుడు కొండ సోంమల్లు, మాజీ సర్పంచ్ బయ్యనీ పిచ్చయ్య, జిల్లా నాయకులు మర్రి అనిల్, ధబ్బేటి శైలజ, వార్డ్ అధ్యక్షులు అన్నందాస్ విద్యాసాగర్, బోడ శ్రీను, బుడిగే శ్రీను, యూత్ జిల్లా నాయకులు కురెల్ల పరమేశ్, మొరిగాల శ్రీను, కురెల్ల ఇంద్ర శేఖర్, చుక్క అశోక్, కల్వల శోభన్ బాబు, కురెల్లా రమేష్, బందేల శ్రీను, కల్వల వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం అందజేత

నవతెలంగాణ-మోటకొండూర్



మండలంలోని చందేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తమ సొంత నిధులతో 50 డ్రెస్ లను గణపతి ఆలయ ధర్మకర్త బొప్పిడి సువర్ణ మల్లారెడ్డి విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలా సహాయం చేయటం ఎంతో సంతోష దాయకంగా ఉందని విద్యార్థులు చదువుకొని గొప్ప ప్రయోజకులు కావాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్య క్రమం లో ఉపాధ్యాయులు ఏం విజయ , జి మని శ్రీ, ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ బొట్ల నగేష్ లు పాల్గొన్నారు

అమలుకాని హామీలతో కాంగ్రెస్ మోసం

● మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

నవతెలంగాణ-మోత్కూర్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం చేశారని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆయన మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆడంబరాలకు పోతున్నాడని సంవత్సర కాలంలో రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలు చేయకుండా పబ్బం గడుపుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ అంటేనే అబద్ధాల పుట్టాఅని, అన్నారు. టైం కు ఆసరా పించన్లు ఇవ్వని దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఒక వ్యక్తిని మోసం చేస్తే 420 కేసు పెట్టాలి, మరి నాలుగు కోట్ల మంది ప్రజలను మోసం చేస్తే ఆ,నాయకునికి ఏ కేసు పెట్టాలని ఎద్దేవ చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తుంగతుర్తి ప్రజలు బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వాలని, గతంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు జాతీయ రహదారులను డెవలప్ చేశానని ఇప్పుడు వచ్చే ఏ ఎన్నికలైనా తుంగతుర్తి ప్రజలు ఒక్కసారి బిజెపికి అవకాశం ఇచ్చి చూడాలనిఅన్నారు. ఆయనతోపాటు తుంగతుర్తి ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కడియం రామచంద్రయ్య, జిల్లా నాయకులు నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య నాయకులు శ్రీధర్ గుంటి సతీష్ తదితరులు ఉన్నారు.



సమీకృత దాన పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల కేంద్రంలో గురువారం పశువుల ఆసుపత్రి ఆవరణలో షెడ్యూల్ కులాల పశు పోషకులకు సమీకృత దానా పంపిణీ పశు సంవర్ధక శాఖ రాజేంద్రనగర్ పీవీ నరసింహారావు పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. వెటర్నరీ డాక్టర్ చైతన్య అధ్యక్షతన పాడి రైతులు చేపట్టే పశుగ్రాసాల సాగు పద్ధతిపై ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె నరసింహ హాజరై మాట్లాడుతూ సమీకృత దాన తయారీ తో పశువులకి ఆరోగ్యకరమైన జీవనం సిద్ధిస్తుందన్నారు. అఖిల భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికల వారి ఆర్థిక సహాయమ్‌తో ఔత్సాహితులైన షెడ్యూల్ కులాల పశుపోషకులకు సమీకృత దాన పంపిణీ పశుసంవర్ధక శాఖ చేపట్టిందన్నారు. సమీకృత దాన యొక్క ఆవశ్యకత మరియు వాడే విధానం గురించి రైతులకు డాక్టర్ సుధీర్ బాబు, డాక్టర్ రామకృష్ణ వివరించారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు, డాక్టర్ కే గోపిరెడ్డి, డాక్టర్ ఎస్ ముత్య పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి, వ్యాధుల నివారణ, వేయించాల్సిన టీకాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ నవీన్ సిబ్బంది, 40 మంది పాడి రైతులు పాల్గొన్నారు.

'గోశాల కూల్చివేత పిరికిపందల చర్య'



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని బహదూర్ పేటలో సారాబుడ్ల సావిత్రి, లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న గోశాల ధ్వసం పిరికి పందల చర్యని, బిజెపి రాష్ట్ర నాయకులు, గూడూరు నారాయణరెడ్డి, ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి పడాల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర బిజెపి మీడియా ప్యానలిస్టు గురువారెడ్డితో కలిసి ధ్వసమైన గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలలపై దాడులు ఆపకపోతే, ప్రతిదాడులకు సిద్ధమవుతామని హెచ్చరించారు. గ్రామానికి చెందిన ఎన్నారైలు భూమి విరాళంగా ఇచ్చి, గోశాలను ఏర్పాటు చేసి గోవుల ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారని వివరించారు. కూల్చిన వారే గోశాలం తిరిగి నిర్మించాలని డిమాండ్ చేశారు. జంపాల దశరథ పై మోపిన కేసులు బేషరతుగా వాపస్ తీసుకోవాలన్నారు. లేనియెడల అన్ని పక్షాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంపాల దశరథ, దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞత సభ

నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు చెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తున్నందున ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు రైతులు కృతజ్ఞత సభ సన్మానం మండల కేంద్రము లో ఉదయం 9 గంటలకు చేపడుతున్నట్లు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు తెలిపారు మండలం లో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్మిక , కర్షక యూత్ కాంగ్రెస్ నాయకులు సేవాదళ్, కిసాన్ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

శుక్రవారం | డిసెంబర్ 13, 2024 | www.navatelangana.com

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు



నవ తెలంగాణ- నకిరేకల్

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకాలతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ కే జమీరుద్దీన్, ఎండిఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి మేకల నాగయ్య, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ బ్యాంకు ఇకనుండి టీజీవీబీ పేరుతో సేవలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ పేరుతో సేవలందిస్తున్న ఏపీజీవీబీ ఇకనుండి టీజీవీబీ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేసినట్టు అర్వపల్లి బ్యాంక్ మేనేజర్ ఘనసాని నటరాజన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ కార్యకలాపాలను టీజీవీబీ పేరుతో సేవలను అందించిన ఉన్నట్లుగా ఈ విభజన క్రమంగా సమస్యల మూలంగా ఈనెల 28 నుండి 31 వరకు అన్ని శాఖల్లోనూ బ్యాంకింగ్ సేవలు ఆన్లైన్ సేవలు మొబైల్ బ్యాంకింగ్ యూపీఐ ఏటీఎం నుండి ఖాతాదారులకు అందుబాటులో ఉండవని పేర్కొన్నారు. వెంటనే అత్యవసర సేవలను ఈనెల 27 లోపు పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రజాసేవే.. పరమావధి



- ఆపదలో ఆదుకుంటున్న వట్టికోటి శేఖర్
- స్వశక్తితో ఎదిగిన యంగ్ లీడర్
- స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పార్టీలో గుసగుసలు

నవతెలంగాణ -మునుగోడు

నీకు ఎంత ఆస్తి ఉన్నది కాదు..నువెంత మంది మనసులో ఉన్నావు అనేది ముఖ్యం అని ప్రజాసేవ కోసం అడుగులు వేస్తున్న యంగ్ లీడర్ వట్టికోటి శేఖర్ పై ప్రత్యేక కథనం..

ఈ సమాజంలో ఎంతోమంది వద్ద కోట్లాది కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ సాటివారికి ఆపద వస్తే దానం చేయని వ్యక్తులు ఎంతోమంది ఉన్నారు. కానీ మునుగోడు మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన వట్టికోటి శేఖర్ నిరుపేద కుటుంబంలో పుట్టి స్వశక్తితో ఎదగాలని లక్ష్యంతో చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను ఎదిరించి వ్యాపార రంగంలో రూపాయి రూపాయి పోగుచేసుకుని రియల్ ఎస్టేట్ రంగంలో తనదైన శైలిలో రాణిస్తూ తమకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో తమకు వచ్చిన ఆదాయంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలని లక్ష్యంతో మండలంలో ఆపదలో ఉన్న ఎంతోమంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తూ ప్రజల మనిషిగా వెలుగొందుతున్నారు. శేఖర్ చిన్నప్పటినుండే వ్యాపారాలతో పాటు రాజకీయాలలో కూడా చురుగ్గా పాల్గొనేవాడు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయాలలో పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో ముఖ్య నేతలతో పాల్గొని కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర పోషించే నాయకులతో పాటు స్థానిక ఎమ్మెల్యే , ఎంపీ వద్ద తమకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఆపదలో ఆదుకుంటున్న వట్టికోటి శేఖర్

మునుగోడు మండలంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నాను అంటూ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ ప్రజాసేవ కై అడుగులు వేస్తున్నారు. కొన్ని ఏండ్లుగా ఎంతోమంది కుటుంబాలకు విద్య వైద్య , శుభకార్యాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. రావి గూడెం గ్రామపంచాయతీ వడ్డెర గూడెంకి చెందిన రాపోలు యాదయ్య అనారోగ్యంతో మృతిచెందగా పదివేల ఆర్థిక సాయం అందజేశారు . కిష్టాపురం గ్రామానికి చెందిన నందిపాటి ముత్తయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.చీకటి మామిడి గ్రామానికి చెందిన కొంపెల్లి యాదయ్య కుమార్తె వివాహానికి 15వేలు, కోతులారం గ్రామానికి చెందిన కత్తుల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా 10వేలు, కిష్టాపురం





గ్రామానికి చెందిన మహేశ్వరం అరవింద్ ప్రమాదవశాత్తు తో కరెంటు స్తంభం మీద నుండి జారిపడి చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చులకోసం 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో మండలంలోని వివిధ గ్రామాలలో అన్న ప్రసాద కార్యక్రమాలతో పాటు మరి ఎంతోమందికి ఆర్థిక సహాయం అందజేసి ఆపద్బాంధవుడు గా ఆదుకుంటున్నారు.

రాజన్న స్ఫూర్తితో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటా

వట్టికోటి శేఖర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

మునుగోడు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా తీసుకొని ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నాను. మండలంలో నిరుపేద కుటుంబంలో పుట్టి విద్య , వైద్యం తో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను.

రేపు పండుగ వాతావరణంలో నూతన డైట్ కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో ఈనెల 14వ తేదీన నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. గురువారం గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన జిల్లాలోని 85 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200శాతం పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమ ప్రత్యేక అధికారులుగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్స్ పిల్లల తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చి ఆహ్వానించాలని ఆదేశించారు. భోజనం క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం, పౌష్టికాహారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను పాఠశాలలలోనే కాకుండా విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా సంతోషంగా పాల్గొనేలా నిర్వహించాలని సూచించారు. ఏమి మెనూ ఇస్తున్నామో తల్లితండ్రులకు తెలియాలని, ఆ క్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

15న దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ -నకిరేకల్

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ ఐశ్వర్య సాయి మందిరంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలు, శ్రీ సాయి స్వాముల మండల పూజ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో కాకడ హారతి, అభిషేకాలు, భిక్షాటన, సామూహిక వ్రతాలు, అన్న ప్రసాద వితరణ, అఖండ అభిషేకాలు తదితర కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ప్రతినిధులు బండారు వేణుగోపాల్, తొనుపునూరి రాంబాబు, పోతుల రాములు, రామచోక్యం, సాయి స్వాములు కురేళ్ల శ్రీనివాస్, వంటపాక సైదులు, మునుగోటి సైదులు, సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, ఉపేంద్ర చారి, వెంకటేశ్వర్లు సోమన్న, వీర్లపాటి గోపి, వేద పండితులు దుర్గి మురళీధర్ శర్మ వినయ్ శర్మ పాల్గొన్నారు.

దుర్గా విలాస్ హోటల్ ప్రారంభం

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో కందాల మహేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గా విలాస్ హోటల్ ను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలలో హెల్త్ చెకప్‌లు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని అంకిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ మండల ప్రాథమిక పాఠశాలల 118 మంది విద్యార్థులకు దివిస్ సిఎస్ఆర్ నిధులతో హెల్త్ చెకప్‌లు నిర్వహించి గురువారం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, అజయ్ కుమార్ డాక్టర్ జయంత్ కుమార్ దివిస్ ప్రతినిధులు సాయికృష్ణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మోహన్ బాబు కుటుంబంలో జరిగే గొడవలు బయటపడడంతో జర్నలిస్ట్ వృత్తిలో ఉన్నటువంటి కొందరు మోహన్ బాబు స్పందన అడగగా సహనం కోల్పోయి జర్నలిస్టులపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. గురువారం అయన స్థానికంగా మాట్లాడుతూ విధినిర్వహణ లో ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడం ఆయన రౌడీయిజానికి పరాకాష్ట అన్నారు. మీడియాపై దాడులు చేసే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసేలా ప్రభుత్వం ఓ చట్టం తీసుకురావాలి ఏమైనా అన్నారు.

నేడు అల్లం కిరణ్ వర్ధంతి సభ

- హాజరవుతున్న అల్లం నారాయణ రాజయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలోని లోటస్ హైస్కూల్లో నేడు మధ్యాహ్నం12 గంటలకు అల్లం కిరణ్ వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అల్లం కిరణ్ ఆలోచన విధానానికి తగ్గట్టుగానే 2009 నుండి విద్యార్థులకు శాస్త్ర దృక్పథం పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఒక మిత్రుడిగా విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ ,ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. మొత్తం 75 మంది విద్యార్థులకు బెస్ట్ సైన్స్ స్టూడెంట్ గా ఎంపిక చేసి వారికి మెమోంటో మెడల్స్ ప్రముఖుల చేతుల మీదుగా అందివ్వడం జరుగుతుందని, ఈ సంవత్సరం అమెరికాలో అల్లం కిరణ్ పేరు మీదుగా అవార్డ్స్ ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రముఖ నవలా రచయిత అల్లం రాజయ్య ఎనిమిది మంది సైంటిస్టులు హాజరవుతున్నారని తెలిపారు.

పశువుల సంత వేలం పాట వాయిదా

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

అధికారులు గ్రామస్తుల మధ్య ఏర్పడిన స్వల్ప వివాదం కారణంగా నెమ్మికల్ పశువుల సంత వేలం పాట వాయిదా పడింది. గురువారం నిర్వహించిన వేలంపాటలో ముగ్గురు వేలంపాట దారులు వచ్చినప్పటికీ గ్రామస్తులు, అధికారుల మధ్య స్వల్ప వివాదం కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఎంపీవో రాజేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపిఓ ఈశ్వర్, నాయకులు సత్యం, యడవెల్లి ముత్తయ్య, చక్రయ్య, వేల్పుల వెంకన్న, ఉపేందర్, బొల్లెపాక సైదులు, కర్నాకర్, రేపాక వెంకట్ రెడ్డి, ముత్తయ్య, పచిపాల లింగయ్య, ప్రకాష్ మధు, భిక్షం, లింగయ్య, నాగరాజు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవన నిర్మాణం కోసం భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమానికి నేడు తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ రానున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వృత్తి పట్ల నిబద్ధతతో పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలి

- నీటి పారుదల శాఖ చీఫ్ సూపరిండెంట్ రమేష్ బాబు



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం ద్వారా నూతనంగా నియామకమైన నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు వృత్తి పట్ల బాధ్యతగా ఉంటూ నిబద్ధతతో పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని నీటి పారుదల శాఖ చీఫ్ సూపరిండెంట్ వి రమేష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక ఎస్ఈ కార్యాలయంలో నూతనంగా నియామకమైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ 2024 బ్యాచ్ పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని అధికారులు, తమ శాఖ సీనియర్లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి చివరి ఆయకట్టు వరకు నీరు అందించేలా కృషి చేయాలన్నారు. కాలువల్లో నీరు నిలిచే చోట్లను, లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ అప్రమత్తంగా పని చేయాలని పేర్కొన్నారు. ఫీల్డు వెళ్ళకుంటే ఇబ్బందులొస్తాయని తప్పకుండా ఫీల్డు వెళ్ళి సమస్యను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఎంచుకున్న ఉద్యోగం సునాయసమైనది కాదని పట్టుదలతో చేసే పని ప్రతి పేద రైతుకు ఉపయోగపడాలన్నారు. అధికారులు ఎప్పుడు ఫోన్ చేసినా సమాదానం చెప్పాలని కోరారు. ఫీల్డులో ఏదైన జరిగినా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. తెలియని విషయాలు ఏమైనా ఉంటే సీనియర్లు, ఉన్నతాధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చని సూచించారు. అనంతరం నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన ఏఈఈలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ గోనె శ్రీనివాస్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ శివ ధరంతేజ్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ప్రేమ్చంద్, డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ వెంకటరమణ, లక్ష్మారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సత్యనారాయణ, రామ్కిషోర్, హైద్రాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము స్వామి, సత్యనారాయణ, తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్యా పాండునాయక్, ప్రధాన కార్యదర్శి డి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ నేపథ్యంలో పల్లె నా పల్లె పాట చిత్రీకరణ అభినందనీయం



- పేటలో సందడి చేసిన సినీతార అయేషా పాటిల్
- పల్లె పాట ఆవిష్కరించిన సినీ తార ఆయేషా పాటిల్
- 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామీణ ప్రాంత స్థితిగతులను అక్కడి వాతావరణాన్ని చక్కగా పాట రూపంలో పల్లె నా పల్లె పాట చిత్రీకరించి ఆవిష్కరించడం అభినందనీయమని సినీ తార ఆయేషా పాటిల్,45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పల్లె నా పల్లె పాటను వారు ఆవిష్కరించి మాట్లాడారు. పల్లె నా పల్లె పాట చాలా బాగుందని పాటలో చిన్నారుల నటన అద్భుతంగా ఆకట్టుకుందన్నారు. పాటకు సంబంధించిన లిరిక్స్‌తో పాటు మ్యూజిక్ డైరెక్షన్ అంత చక్కగా కుదిరిందని వారు పేర్కొన్నారు. పల్లె నా పల్లె పాటను ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు. అనంతరం సినీ తార ఆయేషా పాటిల్ చిన్నారులు ప్రజలతో కలసి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. కలియుగంలో పట్నం, హరిహర వీరమల్లుతో పాటు తాను గతంలో చేసిన చిత్రాలు ప్రస్తుతం చేయబోతున్న చిత్రాల విశేషాలను అభిమానులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, పాట డైరెక్టర్ జెర్రిపోతుల రవి, నటీనటులు సుమలత, సుమశ్రీ, స్వప్నశ్రీ, ఎడిటింగ్ రామ్ రెడ్డి, గానం ఇమ్మడి అశోక్, మ్యూజిక్ బొబ్బిలి సురేష్, రమేష్, బెజగం ఫని, బజ్జూరి శ్రీనివాస్, వీరభద్రం, కుక్కదపు బిక్షం, కళ్యాణ్, సందీప్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

భాషా వికాసానికి కృషి చేయాలి



నవతెలంగాణ -నకిరేకల్

పిల్లల మానసిక వికాసానికి భాష కీలకపాత్ర వహిస్తుందని, ప్రత్యేకించి మాతృభాషా వికాసానికి తెలుగు భాష ఉపాధ్యాయులు కృషి చేయాలని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. గురువారం మండలంలోని నోముల ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను గుర్తించి వెలికి తీయవలసిన బాధ్యత తెలుగు ఉపాధ్యాయులపై ఉందన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మిర్యాల చల్మరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల పదోన్నతి పొందిన తెలుగు స్కూల్ అసిస్టెంట్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు పొడిచేటి శంకర్, బి. వెంకటేశం, ఉపాధ్యాయులు చిన్ని శ్రీనివాస్, యం డి గఫూర్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, కే వెంకటయ్య , రవీందర్, వేణుగోపాల్, మధుసూదన్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు మాజీ ఎమ్మెల్సీ మద్దతు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలో జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షల్లో జాక్టో చైర్మెన్ జి సదానందం శాడ్, పూర్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పూల రవీందర్ తమ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో నియమితులైన సమగ్ర శిక్ష బోధన బోధనేతర ఉద్యోగులు ఏండ్లుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. వీరిని వెంటనే క్రమబద్దీకరణచేయాలని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షలో పాల్గొన్న ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు జాక్టో చైర్మన్ సదానందం గౌడ్ మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ను పరిశీలించి, వీరిని మబద్దీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ అధ్యక్షులు కల్లూరి రమేశ్ తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న ఎం పాండు, తిరుపతిలకు సంఘీభావాన్ని ప్రకటించారు.

నేటి నుంచి జిల్లా వీధి నాటకోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

'కళ కళకోసం కాదు.. కళ ప్రజల కోసం' అనే నినాదంతో ఏర్పడ్డ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వీధి నాటకోత్సవాలు ఈ నెల 13, 14వ తేదీల్లో చౌటుప్పల్‌లో నిర్వహించనున్నారు. ప్రజలలో సామాజిక చైతన్యం తీసుకురావడం సమస్యలపై పోరాటం చేసే విధంగా తీర్చిదిద్దడం ప్రజానాట్యమండలి విధిగా పనిచేస్తుంది. మతోన్మాదం అధిక ధరలు, వివక్షతలు, సామాజిక, ఆర్థిక విధానాలు, విద్యా వైద్య ఆరోగ్యంపై సమాజంలో నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ప్రజా సంస్కృతిని పెంపొందించేందుకు ప్రజానాట్యమండలి కృషి చేస్తుంది. 13న ప్రధానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటపాక శివ అధ్యక్షతన వీధి నాటకోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సభకు ఎమ్మెల్సీ ప్రముఖ వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, నవ తెలంగాణ న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా ఉపాధ్యక్షులు ఆవార్ గోవర్ధన్ పాల్గొననున్నారు. 14న ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాల అధ్యక్షతన వీధినాటకాలు నిర్వహిస్తారు. ఈ సభకు సామాజిక కార్యకర్త పిఏ దేవి ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ ప్రముఖ రచయిత గాయకుడు ఆజనేయులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ హాజరవుతారు. జిల్లాస్థాయి వీధి నాటకోత్సవాలలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కళారూపాలను ఆదరించాలని ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కార్యదర్శి గంటేపాక శివ, ఈర్ల ముత్యాలు విజ్ఞప్తి చేశారు.

సమీకృత దాణ తయారీపై శిక్షణ



- 30 మంది రైతులకు ఉచితంగా దాణ పంపిణీ

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పివి నరసింహారావు పశువైద్యశాల రాజేంద్రనగర్, జిల్లా పరిషత్ సమర్థక శాఖ ఆధ్వర్యంలో రాయగిరిలో సమీకృత దాణ తయారి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు భువనగిరి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఏం ప్రత్యూష తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జే నరసింహ మాట్లాడుతూ సమీకృత దాణ యొక్క ఆవశ్యకతను, వాడే విధానం పై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ సుధీర్ బాబు, డాక్టర్ రామకృష్ణ లు మాట్లాడుతూ పశు గ్రాసం, పశు పోషణ పై ఎలా చేయాలి అనే విషయాలను రైతులకు వివరించారు. అఖిల భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక వారి ఆర్థిక సహాయంతో 30 మంది షెడ్యూల్ కులాల వారికి పశుపోషణకు సంబంధించిన దాణను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక సహాయ సంచాలకులు డాక్టర్ కే గోపిరెడ్డి, పశువైద్యులు డాక్టర్ ఎం ప్రత్యూష, డాక్టర్ నవీన్ సిబ్బంది, 30 మంది పార్టీ రైతులు పాల్గొన్నారు.

అర్హత ఉన్నా ఉద్యోగం ఇవ్వడం లేదు

- ఎంఈఓ కార్యాలయం వద్ద మహిళల ఆందోళన



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో కేర్ ఉద్యోగానికి మెరిట్ ఉన్నా ఎంఈఓ నియామక పత్రాలు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ మెరిట్ సాధించిన మహిళలు గురువారం ఎంఈఓ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని కేజీబీవీ,మోడల్ స్కూల్లో కేర్టేకర్,హెడ్ కుక్,అసిస్టెంట్ కుక్ పోస్టులకు అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో నియామకాలు చేపట్టేందుకు ఎంఈఓ అక్టోబర్ 23న దరఖాస్తులు తీసుకున్నారు. మూడు పోస్టులకు సుమారుగా 30 మంది వరకు దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో ముగ్గురు మాత్రం మెరిట్ సాధించారు. ఇంటర్వ్యూలకు ఆహ్వానించిన ఎంఈఓ నియామక పత్రాలు అందించకుండా రెండు నెలలుగా కాలయాపన చేసి మెరిట్ సాధించని మహిళను కేర్ టేకర్ గా నియమించినట్లు బాధితులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ మహిళలు గురువారం ఎంఈఓ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.

జిట్ట బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు భువనగిరి ముద్దుబిడ్డ స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి తెలంగాణ ఉద్యమ నాయకులు, రాష్ట్ర నాయకులు అందరూ హాజరు కావాల్సిందిగా జిట్టా అభిమానులు కోరారు. గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 14 శనివారం జిట్టా బాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రం లో నిర్మించే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకులు సోమరం శంకర్,మద్దూరి జంగయ్య, చీలకమర్రి బసవయ్య, భూదాన్ పోచంపల్లి మండల నాయకులు కొమ్ము భనుచందర్, రామీడి నరేందర్ రెడ్డి, రామిడి యాదిరెడ్డి, మైసగోని వెంకటేశం, బాలం రామకృష్ణ, చేరాల నిఖిల్ షైనీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గణిత ఫోరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-చింతలపాలెం

శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన చింతలపాలెం గణిత ఉపాధ్యాయులు శ్రీ బొల్లవరపు శ్రీనివాసచారిని గురువారం మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత పాఠశాల నందు సీనియర్ ఉపాధ్యాయులు దేవరశెట్టి నారాయణరావు,సహచర ఉపాధ్యాయులు ఉస్మాన్, శ్రీనివాస్, సురేష్, పద్మావతి, నిర్మల కుమారి, ఫాతిమా, జ్యోతి పాల్గొన్నారు.

రాజకీయ నాయకులతో సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ-చింతలపాలెం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో సర్వసభ్య సమావేశం నిర్వహించినట్టు ఎంపీడీఓ భూపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురణ, అభ్యంతరాలపై సమావేశం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కాలువలో దూకి యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-వేములపల్లి

సాగర్ కాలువలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలం కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... దామరచర్ల మండలం బుల్లి కుంట తండాయిఖ చెందిన లావూరి శివ (24) మిర్యాలగూడ నుండి వేములపల్లి బ్రిడ్జి వద్దకు ఆటోలో వచ్చి కాలువలో దూకి గల్లంతయ్యాడు. ఆటోలో సూసైడ్ నోటు లభ్యం కావడంతో ఆటో డ్రైవర్ పోలీసులకు అప్పగించాడు. ఇటీవల కుటుంబంలో చోటు చేసుకున్న వివాదాలు వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. మిర్యాలగూడ వైపు వస్తున్న ఆటో డ్రైవర్ కాలువలో దూకిన యువకుని సమాచారాన్ని పోలీసులకు తెలిపాడు. గల్లంతైన యువకుడి మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

మోహన్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సినీ నటుడు మంచు మోహన్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాదులో మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మంచు మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తగా మీడియా పనిచేస్తుందని మీడియా స్వేచ్ఛను హరించే విధంగా ఎవరు దాడులకు పాల్పడిన కఠినమైన శిక్షలు ఉండాలని కోరారు.

అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణంలో గత సంవత్సర కాలంగా అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద మిర్యాలగూడ పట్టణానికి 57 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని, అగ్రిమెంట్ కూడా జరిగిందని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందే ఈ నిధులు మంజూరు కాగా ఎన్నికల కోడ్ రావడంతో పనులను నిలిపివేశారని ఎన్నికలు పూర్తయి సంవత్సరం



కావలసిన ఇప్పుడు వరకు ఆ పనులు చేపట్టలేదు అన్నారు. ఈ పథకం కింద ప్రధానంగా రోడ్లు డ్రైనేజీ వీధి దీపాల ఏర్పాటు ఉన్నాయని ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అమృత్ పథకం కింద మంజూరైన 11 నీటి ట్యాంకులను వెంటనే చేపట్టాలన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో అనేక వార్డులలో రోడ్డు డ్రైనేజీ నిర్మించేందుకు నిధులు కేటాయించారని, టెండర్లు కూడా పూర్తి చేశారని ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు వెంటనే ఆ పనులను చేపట్టి ప్రజల కష్టాలను తీర్చాలన్నారు. రాజకీయ వివాదాల కారణంగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం కూడా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎన్ఎస్పి క్యాంపులో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ ఒకటో కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సీఐటీయూ నాయకులు గుణగంటి రామచంద్ర ,తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే సజావుగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వే ప్రక్రియను గురువారం, యాదగిరిగుట్ట మండలం మాసాపేట గ్రామం, గుట్ట పట్టణంలోని మున్సిపాలిటీ లో ని ఇందిరమ్మ ఇండ్ల సర్వే జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. అలాగే కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా అని తదితర అంశాలను పరిశీలిస్తూ, యాప్ లో వివరాలు నమోదు చేయించారు. రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా?ఇప్పటివరకు ఎంత మంది వివరాలను సేకరించారు? అని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలను సేకరించి, ఆన్లైన్ లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారిని, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సౌకర్యాలతో కనగల్ మండలానికి కేటాయించిన అంబులెన్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న అంబులెన్స్ కు భిన్నంగా సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసి రూపొందించిన 108 అంబులెన్స్ వాహనాన్ని కనగల్ మండలానికి కేటాయించింది. ఈ వాహనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కనగల్ మండల కేంద్రంలో ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన అధునాతన 108 అంబులెన్స్ వాహనంలో మానిటరింగ్ వ్యవస్థతోపాటు, ఎదైనా పాయిజన్ కేసు వచ్చినట్లైతే దానికి అంబులెన్సులోనే చికిత్స అందించే విధంగా సౌకర్యాలు ఈ అంబులెన్స్ లో ఉన్నాయని ,ప్రజలు ఈ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆమె సబ్ సెంటర్ వారిగా మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంపొందింపజేయాలని అన్నారు.ఆయా సబ్ సెంటర్లకు ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, జబ్బులు,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో నాణ్యత పరంగా సేవలను పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదలే వస్తారని, అందువల్ల వారికి వైద్య సేవలు అందించడంలో ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ పక్కనే నిర్మాణంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరిశీలించారు.భవన నిర్మాణం పూర్తయినందున ప్రారంభానికి కావలసిన ఏర్పాట్లను చేయాలని చెప్పారు .కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి,సి పి ఓ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ పద్మ, తదితరులు ఉన్నారు.

నల్లగొండలో ఫ్రీ లెఫ్ట్ కోసం బారికేడ్స్ ఏర్పాటు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

ఇటీవల నవతెలంగాణ దినపత్రికలో సిగ్నల్ పడింది వాహనాలు ఆగేది ఎక్కడ? ఎడమవైపు వెళ్లే వాహనాలకు ఫ్రీ లెఫ్ట్ దారి ఏది? అనే కథనాన్ని జిల్లా పోలీస్ అధికారులు స్పందించారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో ఫ్రీ లెఫ్ట్ కోసం బారికేడ్స్ ఏర్పాటు చేశారు. దీంతో ఎడమవైపుకు వెళ్లాల్సిన వాహనాలు సునాయాసంగా రోడ్డు దాటుతున్నాయి. ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనదారులు సాఫీగా వెళ్లిపోతున్నారు. సమస్యను వెలుగులోకి తెచ్చిన నవ తెలంగాణ పత్రికకు స్పందించిన అధికారులకు వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.





సీఎం కప్ ఆటల పోటీల్లో గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాల్లో భాగంగా డాక్టర్ ముస్కు మధుసూదన్ రెడ్డి బిపిఇడి కళాశాల తంగడపల్లిలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి పోటీలలో చౌటుప్పల్ గ్రీన్ గ్రోవ్ పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని గురువారం పాఠశాల చైర్ పర్సన్ బండ వీణ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. బాలుర కబడ్డీ విభాగంలో జయచంద్ర 9వ తరగతి, బాలిక విభాగం కబడ్డీలో కీర్తనప్రియ, ప్రశాంతి 9వ తరగతి సహస్ర 8వ తరగతి, ఖోఖో బాలుర భాగంలో అజయ్, అక్షిత్‌కుమార్, శివమణి, సంజు 9వ తరగతి, ఖోఖో బాలికల విభాగంలో అక్షర 9వ తరగతి, భవిష్య, వర్షిత 8వ తరగతి విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్‌ను పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి పాఠశాల డైరెక్టర్ లక్ష్మీ ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పదవి విరమణ వయస్సు 65ఏండ్లకు పెంచాలని వినతి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకుల పదవి విరమణ వయోపరిమితిని 65కు పెంచాలని అధ్యాపకులు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవికి వినతి పత్రం అందజేశారు. విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల కొరత కారణంగా పరిశోధనల్లో స్తబ్దత నెలకొన్న దృష్ట్యా పెంపు నాణ్యమైన విద్యను పరిశోధనలను అందించడానికి ఉపయోగపడుతుందదన్నారు. ఈ కార్యక్రమంలో డా మాధురి, డా సబీనా హెరాల్డ్, డా శివరాం డా తిరుమల, డా సంధ్యారాణి, డా శ్వేత, డా జయంతి, డా కళ్యాణి పాల్గొన్నారు.

యువత జీవితం నాశనం చేసుకోవద్దు

నవతెలంగాణ-చివ్వెంల



సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ ,మత్తు మందు, గుట్కాలకు అలవాటు పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై రత్నం అన్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళాబృందంతో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్, ఓటీపీ వివరాలు ఇతరులకు చెప్పొద్దని అన్నారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపడం, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించొద్దన్నారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పోలీసు కళబృందం పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రమేష్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, హోంగార్డు రవి, లింగా నాయక్, యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, నాగర్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇథ నాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



నవతెలంగాణ-మోతే

మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఫ్యాక్టరీ ముందు సీపీఐఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గ్రామంలో ఫ్యాక్టరీ నిర్మించటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఫ్యాక్టరీ నిర్మించడం వల్ల పరిసర గ్రామాల భూములు ఎడారులుగా మారి రైతులకు ఉపయోగపడవని ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చని పంట పొలాల మధ్య ఫ్యాక్టరీ నిర్మించి విషవాయువులుచిందించే హక్కు ప్రభుత్వాలకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. మనుషుల ప్రాణాలను, పశుపక్షాది జీవరాసులను నాశనం చేసే హక్కు ఏ రాజ్యాంగం కల్పించిందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల రోజుకు 750వేల నీరు ఫ్యాక్టరీ వినియోగించవలసి వస్తుందని దానివల్ల పంట భూముల పైన పడుతుందన్నారు. చిన్న, సన్న కారు రైతులు తవ్వకున్న బావులు ఎండిపోతాయన్నారు. పాలేరు జలాల్లో ఫ్యాక్టరీ వాయువులు కలుషితమైతే దాని పరిసరాలలో ఉన్న గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, గ్రామస్తులు కాకి నారాయణరెడ్డి, కాకి సురేందర్‌రెడ్డి, శెట్టిగూడెం మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, కూడలి మాజీ సర్పంచ్‌లు పొనుగోటి నరసింహారావు, సంఘం లింగయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, రైతులు పాల్గొన్నారు.

సాగునీటి కాలువల పరిశీలన



నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని గురువారం కొండాపూర్ గ్రామం వద్ద కొండపోచమ్మ సాగర్ నుండి కాలువల ద్వారా వచ్చే నీటిని కొండాపూర్ గ్రామం వద్ద మోటార్ పంపులు ఏర్పాటు చేసి వాటి ద్వారా కొండాపూర్ తిరుమలాపూర్ వీరరెడ్డి పల్లి కోనాపురం ఇబ్రహీంపురం గ్రామాల లో గల చెరువులను నింపడానికి చేస్తున్న పనులను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి పరిశీలించారు. అందులో భాగంగానే జెసిబి లతో కాలువలలో మొలచిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ వాటిని పునరుద్ధరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, తిరుమలాపూర్ తాజా మాజీఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సాయి చారి, కొండాపూర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్నె దుర్వాసులు, జహంగీర్ గణేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడలు ప్రతిభకు నిదర్శనం

నవతెలంగాణ - నిడమనూరు

పాఠశాల దశలో విద్యార్థులకు క్రీడలు వారి ప్రతిభకు నిదర్శనమని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఎస్ఐ గోపాల్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన సీఎం కప్ గ్రామీణ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులను వెలికి తీసి వారిని క్రీడల్లో ప్రోత్సహించేలా ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడలను ప్రోత్సహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటిల్లో కబడ్డీ కోకో వాలీబాల్ పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం లో మండల ఉద్యాధికారి లావూరి వెంకన్న, ప్రధానోపాధ్యాయులు గౌతమ్ కుమార్ పిడి లు నాగమణి లచ్చయ్య షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



16న మహా రక్త దాన శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఈ నెల 16న చౌటుప్పల్‌లో ఆయాన్స్ భార్గవ్ సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్ మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి గురువారం కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. రక్తదానం అన్ని దానాల కన్నా మహాదానంగా భావించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి బోయ దేవేందర్ సుర్వి నరసింహ గౌడ్ మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి పాక చిరంజీవి మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము యాదవ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వల్కి దిలీప్ నాయకులు లింగస్వామి గౌడ్ పాల్గొన్నారు